RNI/APTEL/2023/85189

# పల్నాటి సాక్షి

ప్రజా వారధి పల్నాటి సాక్షి

జాతీయ తెలుగు దిన పత్రిక

పల్నాటి సాక్షి
జాతీయ తెలుగు దినపత్రిక

పల్నాటి సాక్షి తెలుగు డైలీ దినపత్రికలో పని చేయుటకు, ఆంధ్ర, తెలంగాణ, లోని పలు జిల్లాలకు రిపోర్టర్స్ కావలెను.

జిల్లా బ్యూరో, జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా స్టాఫ్ రిపోర్టర్, జిల్లా క్రైమ్ రిపోర్ట్, జిల్లా యాడ్స్ రిపోర్టర్, నియోజకవర్గ డివిజన్ ఇన్‌చార్జ్, నియోజకవర్గ ఆర్సి ఇన్‌చార్జ్, మండల రిపోర్టర్

ఆసక్తి ఉన్న రిపోర్టర్స్ ఈ నెంబర్‌కి కాల్ చేయగలరు
ఎడిటర్ సైదారావు : 8919255756
జిల్లా ఇన్‌చార్జ్ : జ్యోతిరాజు 9440538222, 8919137592

సంపుటి : 03 సంచిక : 122 ప్రచురణ : గుంటూరు సంపాదకులు : నంబూరి చిన్న సైదయ్య బుధవారం 29-10-2025 పేజీలు: 8 వెల : రూ. 3/-

CIRCULATED AT ANANTAPUR, GUNTUR, KRISHNA, EAST & WEST GODAVARI, PRAKASAM, NELLORE, VISAKHAPATNAM, VIZIANAGARAM, KURNOOL, KADAPA, SRIKAKULAM, CHITTOOR

# జిల్లాల పునర్విభజనపై సీఎం చంద్రబాబు సమీక్ష...

## గత ప్రభుత్వ నిర్ణయాన్ని మార్చనున్న కూటమి సర్కారు




- జిల్లాల పునర్విభజనపై కసరత్తు
- గత ప్రభుత్వ విభజన అశాస్త్రీయంగా జరిగిందన్న ముఖ్యమంత్రి
- జిల్లాల విభజనను సరిదిద్దాల్సిన అవసరం ఉందని స్పష్టం
- ఇప్పటికే ప్రజాసంఘాల నుంచి వినతులు స్వీకరించిన ఉప సంఘం
- సరిహద్దుల మార్పుపై త్వరలో నిర్ణయం వెలువడే అవకాశం

అమరావతి, అక్టోబరు 28 పల్నాటి సాక్షి ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన జిల్లాల విభజన అశాస్త్రీయంగా ఉందని భావిస్తున్న ముఖ్య మంత్రి చంద్రబాబు, దానిని సరిదిద్దే చర్యలకు ఉపక్రమించారు. ఈ అంశంపై మంగళవారం ఆయన మంత్రివర్గ ఉప సంఘంతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కీలక సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు, జిల్లాల పునర్విభజనపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు హాజరయ్యారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, నారాయణ, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, బీసీ జనార్థన్ రెడ్డి ఈ భేటీలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన అశాస్త్రీయ పద్ధతిలో జరిగిందని, దానివల్ల పరిపాలనాపరమైన ఇబ్బందులతో పాటు ప్రజలు కూడా అసౌకర్యానికి గురవుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ విభజనను తక్షణమే సరిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ అంశంపై మంత్రివర్గ ఉప సంఘం పలుమార్లు సమా వేశమైంది. జిల్లాల సరిహద్దుల మార్పులకు సంబంధించి వివిధ వర్గాలు, ప్రజాసంఘాల నుంచి వచ్చిన వినతులను, అభ్యంతరాలను స్వీకరించి నివేదిక సిద్ధం చేస్తోంది. ఈ సమావేశంలో ఉప సంఘం ఇప్పటివరకు జరిపిన కసరత్తును ముఖ్యమంత్రికి వివరించినట్లు సమాచారం. ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ, శాస్త్రీయంగా, పరిపాలనకు సౌలభ్యంగా ఉండేలా కొత్త సరిహద్దులను నిర్ణయించాలని సీఎం సూచించినట్లు తెలుస్తోంది. ఉప సంఘం నివేదిక ఆధారంగా ప్రభుత్వం త్వరలోనే జిల్లాల పునర్విభజనపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.




అమరావతి, అక్టోబరు28 పల్నాటిసాక్షి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో మొంథా తీవ్ర తుపాను గా మారిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. గడిచిన 6 గంటల్లో గంటకు 10 కిలోమీటర్ల వేగంతో తుపాను కదిలిందని వెల్లడించారు. ప్రస్తుతానికి మచిలీపట్నాని కి 110 కిలోమీటర్లు, కాకినాడ కి 190 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 280 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమైందని వివరించారు. ఈ మేరకు ప్రఖర్ జైన్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఈరోజు (మంగళవారం) రాత్రికి కాకినాడ - మచిలీపట్నం మధ్య తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. తుపాను ఏపీ తీరానికి దగ్గరకు వచ్చే కొద్దీ తీవ్ర ప్రభావం చూపుతోందని తెలిపారు. తుపాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించారు. తుపాను తీరం దాటే సమయంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని వెల్లడించారు. కొన్నిచోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.

# పత్తి రైతులకు సర్కార్ శుభవార్త..


2లో

అమరావతి, అక్టోబరు28 పల్నాటిసాక్షి: రాష్ట్రంలో పత్తి రైతులకు ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. (బుధవారం) నుంచే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకానున్నాయి. పత్తి కనీస మద్దతు ధర రూ.8,100గా నిర్ణయించారు. రాష్ట్ర రైతాంగానికి ఉపశమనం కల్పించేలా, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు రేపటి నుంచి ప్రారంభించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మొంథా తుపాను తీవ్రత నేపథ్యంలో రైతులు నష్టపోకుండా ఉండేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 30 కొనుగోలు కేంద్రాలలో తక్షణమే పత్తి సేకరణ చేపట్టాలని సీసీఐ, సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు

## హరీశ్ రావు ఇంట విషాదం.. సంతాపం తెలిపిన ఏపీ మంత్రి నారా లోకేశ్

2లో

# మొంథా తుపాను.. ఎమ్మెల్యేలకు లోకేష్ ముఖ్య సూచనలు



అమరావతి, అక్టోబరు28 పల్నాటిసాక్షి: రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో మొంథా తుపాను తీవ్రతపై మంత్రి నారా లోకేష్ ఆరా తీశారు. వివిధ నియోజకవర్గ ఎమ్మెల్యేలతో ఫోన్లో మాట్లాడి క్షేత్రస్థాయి పరిస్థితులను వాకబు చేశారు. ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు, తుని ఎమ్మెల్యే యనమల దివ్య, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో మంత్రి మాట్లాడారు. అలాగే గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు,

మిగతా 2లో...

# అమెరికాలో ఘనంగా తెలుగు గ్రంథాలయ వార్షికోత్సవం


మిగతా 2లో...

అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోని మెలిస్సా నగరంలో నిర్మించిన శ్రీ ఎన్.వి.ఎల్ స్మారక తెలుగు గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

# కేడర్ నుంచి లీడర్ వరకు కదలి రండి..

## టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం




2లో

అమరావతి, అక్టోబరు28 పల్నాటిసాక్షి: మొంథా తుపాన్ రాష్ట్రాన్ని గడగడాలాడిస్తోంది. ఈ క్రమం లో ఎన్డీయే కూటమి ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (మంగళవారం) టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.

# తుఫాను ప్రభావిత జిల్లాల్లో రేషన్ పంపిణీ ప్రారంభం



అమరావతి, అక్టోబరు 28పల్నాటిసాక్షి: తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జిల్లాల ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణ సహాయ చర్యలు చేపట్టింది. రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటన ప్రకారం, ఈరోజు నుంచే రేషన్ పంపిణీ ప్రారంభమ వుతోంది. విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం, అనకాపల్లి, కోనసీమ, పశ్చిమ గోదావరి, కృష్ణా, బాపట్ల, కాకినాడ, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాల్లో రేషన్ లబ్ధిదారులకు సరుకులు అందజేయడం జరుగుతుంది. ఇక తుఫాను ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో, ఈ జిల్లాల్లో వచ్చే మూడు రోజుల పాటు పెట్రోల్, డీజిల్ కొరత రాకుండా ఆయిల్ కంపెనీలతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు.

# హైవేలపై టోల్ వసూళ్ల జోరు...

## 9 నెలల్లోనే రూ.49 వేల కోట్ల ఆదాయం

- ఈ ఏడాది 9 నెలల్లో 16 శాతం పెరిగిన టోల్ ఆదాయం
- రూ.49,193 కోట్లకు చేరిన జాతీయ రహదారుల వసూళ్లు
- వాహనాల రాకపోకలు పెరగడం, టోల్ రేట్ల పెంపే కారణం


2లో

మొదటిపేజీ తరువాయి

# అమెరికాలో ఘనంగా తెలుగు గ్రంథాలయ వార్షికోత్సవం

ఇంటర్నెట్ డెస్క్: అమెరికా టెక్సాస్ రాష్ట్రంలోని మెలిస్సా నగరంలో నిర్మించిన శ్రీ ఎన్.వి.ఎల్ స్మారక తెలుగు గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నలజల నాగరాజు తన తండ్రి నలజల వెంకటేశ్వర్లు స్మారకార్థంగా ఈ గ్రంథాలయాన్ని ఏడాది క్రితం ఏర్పాటు చేశారు. ప్రారంభమైన మొదటి సంవత్సరంలోనే శ్రీ ఎన్.వి.ఎల్ స్మారక తెలుగు గ్రంథాలయం, తెలుగు పుస్తక ప్రేమికులకు, సాహిత్యాభిమానులకు ఎంతో చేరువైంది. మొదటి వార్షికోత్సవ వేడుకకు తెలుగు సమాజంలోని అనేకమంది ప్రముఖులు హాజరై ఈ గ్రంథాలయ పాత్రను విశేషంగా కొనియాడారు.

# హైవేలపై టోల్ వసూళ్ల జోరు... 9 నెలల్లోనే రూ.49 వేల కోట్ల ఆదాయం

దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై టోల్ వసూళ్లు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. 2025 క్యాలెండర్ ఇయర్‌లో మొదటి తొమ్మిది నెలల్లో (జనవరి-సెప్టెంబర్) టోల్ ఆదాయం ఏకంగా 16 శాతం వృద్ధితో రూ.49,193 కోట్లకు చేరింది. వాహనాల రాకపోకలు గణనీయంగా పెరగడం, నిర్ణీత కాల వ్యవధిలో టోల్ రుసుములను సవరించడమే ఈ భారీ పెరుగుదలకు ప్రధాన కారణాలని 'ఐసీఆర్ఏ అనలిటిక్స్' మంగళవారం విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది.నివేదిక ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో టోల్ చెల్లించే వాహనాల సంఖ్య కూడా 12 శాతం పెరిగి 26,864 లక్షలకు చేరుకుంది. గతేడాది మొత్తం మీద ఎలక్ట్రానిక్ టోల్ వసూళ్లు రూ.57,940 కోట్లుగా నమోదయ్యాయి. ఇది అంతకుముందు ఏడాదితో పోలిస్తే 11 శాతం అధికం. వాహనాల సంఖ్య పరంగా చూస్తే, 2023లో 30,383 లక్షలుగా ఉన్న టోల్ లావాదేవీలు, 2024 నాటికి 32,515 లక్షలకు పెరిగాయి.వాహనాల సంఖ్య కంటే టోల్ ఆదాయం వేగంగా పెరగడానికి భారీ వాహనాల వాటా ఎక్కువగా ఉండటం, టోల్ ఛార్జీల పెంపు వంటి అంశాలు దోహదపడినట్లు ఐసీఆర్ఏ విశ్లేషించింది.పశ్చిమ, దక్షిణ భారతానిదే సింహభాగం

దేశ మొత్తం టోల్ ఆదాయంలో పశ్చిమ, దక్షిణ భారతదేశంలోని కారిడార్ల వాటా సగానికి పైగా ఉండటం స్థిరంగా కొనసాగుతోంది. ఈ ఏడాది 9 నెలల కాలంలో మొత్తం వసూళ్లలో పశ్చిమ భారతదేశం సుమారు 30 శాతంతో అగ్రస్థానంలో ఉండగా, దక్షిణాది 25 శాతంతో రెండో స్థానంలో, ఉత్తర భారతదేశం 23 శాతంతో మూడో స్థానంలో నిలిచాయి. తూర్పు, మధ్య భారతదేశం కలిపి నాలుగో వంతు వాటాను కలిగి ఉన్నాయి.

ప్రాంతాలను బట్టి మారుతున్న వాహనాల తీరు పశ్చిమ, మధ్య, తూర్పు భారతదేశంలో టోల్ చెల్లించే వాహనాల్లో 50 శాతానికి పైగా వాణిజ్య వాహనాలే (సరుకు రవాణా) ఉంటున్నాయి. ముఖ్యంగా ఒడిశా, ఏపీలోని గనులు-ఓడరేవుల కారిడార్లు, ఛత్తీస్‌గఢ్‌లోని ఖనిజ ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాల గుండా పారిశ్రామిక, లాజిస్టిక్స్ కార్యకలాపాలు చురుగ్గా సాగడమే ఇందుకు కారణమని ఐసీఆర్ఏ అనలిటిక్స్ నాలెడ్జ్ సర్వీసెస్ హెడ్ మధుబని సేన్‌గుప్తా వివరించారు.

దీనికి భిన్నంగా, ఉత్తర, దక్షిణ భారతదేశంలో ప్రయాణికుల వాహనాలదే ఆధిపత్యం. ఇక్కడి టోల్ లావాదేవీలలో 65 నుంచి 70 శాతం కార్లు, జీపులే ఉంటున్నాయి. జనసాంద్రత ఎక్కువగా ఉన్న నగరాలు, శివారు ప్రాంతాలు, వ్యక్తిగత వాహనాల వినియోగం అధికంగా ఉండటం వల్ల ఈ ధోరణి కనిపిస్తోంది. మధ్య భారతదేశంలోని %చీఎ-44, చీఎ-47, చీఎ%-52 వంటి కారిడార్లు సరుకు రవాణాతో పాటు అంతర్రాష్ట్ర ప్రయాణికుల రద్దీతో మిశ్రమ వినియోగ నెట్‌వర్క్‌గా మారుతున్నాయని నివేదిక పేర్కొంది.

# కేడర్ నుంచి లీడర్ వరకు కదలి రండి.. టెలీకాన్ఫరెన్స్‌లో సీఎం

తుపాన్ కారణంగా నేడు, రేపు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని నేతలకు సీఎం పిలుపునిచ్చారు. లీడర్ నుంచి కేడర్ వరకు ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నాయకులు, కార్యకర్తలంతా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. మొంథా తుపాన్ రాష్ట్రంపై ప్రభావం చూపే అవకాశం ఉందని.. ప్రస్తుతం ఉన్న సమాచారం ప్రకారం కాకినాడకు 270 కి.మీ దూరం నుంచి 15 కి.మీ వేగంతో రాష్ట్రం వైపు వస్తోందని తెలియజేశారు.

ప్రజలను అప్రమత్తం చేయండి...

ఈ రోజు రాత్రికి సివియర్ సైక్లోన్‌గా మారి మచిలీపట్నం - కళింగపట్నం మధ్య తీరం దాటుతుందని తెలిపారు. తుపాన్ ప్రభావంతో కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ, ఏలూరు జిల్లాల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉందని.. ఎన్డీయే శ్రేణులు నేడు, రేపు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచనలు చేశారు. పరిస్థితి తీవ్రతను బట్టి రియల్ టైంలోనే మొబైల్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. పంటలను మునకనుంచి కాపాడేందుకు ఏం చర్యలు తీసుకోవాలో అధికారులకు తెలియజేశామని.. ప్రాణ నష్టాన్ని పూర్తిగా తగ్గించడంతో పాటు ఆస్తి నష్ట నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

# మొంథా తుపాను.. ఎమ్మెల్యేలకు లోకేష్ ముఖ్య సూచనలు

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణతో ఫోన్లో మాట్లాడి తుపాను పరిస్థితులపై ఆరా తీశారు.మొంథా తీవ్ర తుపానుగా మారిన నేపథ్యంలో ఈరోజు చాలా ముఖ్యమని, మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎలాంటి సాయం కావాలన్నా తమను సంప్రదించాలని శాసనసభ్యులకు సూచించారు. సంక్షోభ సమయంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి బాధితులకు అవసరమైన సహాయక, పునరావాస చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. డ్రెయిన్లు పొంగి ప్రవహించకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు లోకేష్‌కు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వివరించారు. అలర్ట్స్ ట్రాకింగ్ మెకానిజం ద్వారా ప్రతి రెండు గంటలకోసారి క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు.

# పత్తి రైతులకు సర్కార్ శుభవార్త..

2025-26 సంవత్సరానికి 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు అయింది. సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రావొచ్చని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన క్వింటాలుకు రూ. 8,110/- కనీస మద్దతు ధరను రైతులకు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పత్తి అమ్ముకోవాలనుకునే రైతులు కొనుగోలు ప్రక్రియను సక్రమంగా పాటించాలని సూచించారు. రైతులు ముందుగా రైతు సేవా కేంద్రాల ద్వారా తమ

# హరీశ్ రావు ఇంట విషాదం.. సంతాపం తెలిపిన ఏపీ మంత్రి నారా లోకేశ్



తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా

**ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతి**
**సంతాపం ప్రకటించిన ఏపీ మంత్రి నారా లోకేశ్**
**సత్యనారాయణ మృతి బాధాకరమన్న లోకేశ్**
**ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన**
**హరీశ్ రావు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి**

లోకేశ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హరీశ్ రావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా లోకేశ్ స్పందిస్తూ, "తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారాయణ గారి మృతి బాధాకరం. వారికి అశ్రు నివాళులు అర్పిస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు.హరీశ్ రావు కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు లోకేశ్ తెలిపారు. ఈ కష్టకాలంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

# యల్లమిల్లి మాదిగ దండోరా కాలనీలో సొంత నిధులతో రోడ్డు వేయించిన





## - సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ

కాకినాడ జిల్లా / గండేపల్లి అక్టోబర్ 28: పల్నాటి సాక్షి ప్రతినిధి: గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామ మాదిగ దండాల కాలనీలో ముంతా తుఫాన్ ఎఫెక్ట్ తో కాలనీలో రోడ్డు అస్తవ్యస్తంగా తయారై డ్రైనేజీల్లో మురుగునీరు నిల్వ ఉండి దుర్గన్న పరిస్థితుల్లో ఉన్న కాలనీవాసులకు యల్లమిల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకవిల్లి సత్యనారాయణ (యల్లమిల్లి సీఎం) సొంత నిధులతో రోడ్డు వేయించి డ్రైనేజీలు శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్ఫూర్తితో గ్రామంలో తుఫాన్ ఎఫెక్ట్తో ఇబ్బంది పడుతున్న మాదిగదండోరా కాలనీ వాసులను అన్ని విధాల ఆదుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గణపతి, గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు చీకట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ నేపథ్యంలో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలి. -జిల్లా ఏడిఏ ఎన్ విజయకుమార్



కిర్లంపూడి,(పల్నాటి సాక్షి): మొంథా తుఫాను ప్రభావం పట్ల రైతులు పలు జాగ్రత్తలు వహించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్ విజయకుమార్ అన్నారు.కిర్లంపూడి మండలం రాజుపాలెం రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగం సుధామాధురి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేసిన రైతుల సమావేశానికి కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ విజయ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ తుఫాన్ కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు రైతులకు వివరించారు.ఎక్కడైనా పొలాలు కోతకు సిద్ధంగా ఉంటే కోతలు నిలిపివేయవలసిందిగా తెలియజేసారు.మడుల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు.ఎక్కడైనా చేలు గాలికి పడిపోయి ఉంటే పైకి లేపి కట్టలు కట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులతో పాటు ఏఈఓ ఆకుల సురేష్,గ్రామ వ్యవసాయ సహాయకులు పార్వతి,రమ్య,మంజూష,పలువురు రైతులు పాల్గొన్నారు.

# మొంథా తుపాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం -పీలా గోవింద సత్యనారాయణ, మళ్ళ సురేంద్ర



అనకాపల్లి,(పల్నాటి సాక్షి): అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో మొంథా తుపాన్ వల్ల రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణతో కలిసి నీట మునిగిన పంట పొలాలను రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర,మండల టీడీపీ అధ్యక్షులు కర్రీ వెంకట సన్యాసి నాయుడు (బాబీ),టీడీపీ శ్రేణులతో కలిసి వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ ని కోరారు.అనంతరం గోలగాం గ్రామం,ఎల్లారమ్మా కాలనీలో తుఫాన్ కారణంగా కొండచరియలు విరగడంతో దెబ్బతిన్న ఇంటిని పరిశీలించి,వారికీ వెంటనే నిత్యావసర వస్తువులు ఇవ్వాలని స్థానిక ఎమ్మార్వోకి సూచించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల ప్రకారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు సహాయక చర్యలలో స్వచ్ఛందగా పాల్గొన్నాలని కోరారు.అంతేకాకుండా కూటమి ప్రభుత్వం రాగానే ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ,ఎంపీ సీఎం రమేష్ సహకారంతో 2 కోట్ల 30లక్షలతో అనకాపల్లి మండలంలో పంట కాలువలలో పూడికతీత మరియు మారమ్మత్తులు చేశామని,దీనితో పంట నష్టాన్ని తగ్గించామని అన్నారు.ముఖ్యంగా శారదా నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోలారపు త్రినాధ్, కరణం పవన్ కుమార్,జనసేన నాయకులు బొండా లక్ష్మీ నారాయణ,తలారి కాశీ నాయుడు,భైరాగి,భూషణ్,మార్టూరు సాయి తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరులో కీర్తిశేషులు రాచబంటి సోని భవాని జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

పల్నాటి సాక్షి ప్రతినిధి / తిరువూరు: కీర్తిశేషులు రాచబంటి సోని భవాని గారి జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సత్కార్యాలను నిర్వహించారు. ఈ సందర్భంలో రాచబంటి నవీన్ కుమార్ గారు, సూరవారం గ్రామ నివాసి, తిరువూరు బైపాస్ రోడ్‌లో గల పరిపూర్ణ బాల బాలికల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరిపూర్ణ ఆశ్రమంలోని చిన్నారులు సోని భవాని గారిని స్మరించుకుంటూ, ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారుల ప్రేమతో ఈ కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో జరిగింది.

ఈ సందర్భంగా పరిపూర్ణ సేవా సంస్థ నిర్వాహకులు సిరికొండ నాగేశ్వరరావు (అభి) మరియు వరలక్ష్మి గారు రాచబంటి నవీన్ కుమార్ గారికి, ఆయన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వారు చేసిన ఈ సేవా కార్యక్రమం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.


## తుఫాన్ ప్రభావం వల్ల కోలంక, గొల్లపాలెంలలో కూలిన భారీ చెట్లు

## సహాయక చర్యలలో పాల్గొన్న మంత్రి సుభాష్



కాజులూరు , పల్నాటి సాక్షి :- తుఫాను ప్రభావంతో భారీగా వీచిన బలమైన గాలులకు మండల పరిధిలోని కోలంక, గొల్లపాలెం గ్రామాలలో భారీ వృక్షాలు నేలకూలాయి. అదృష్టవశాత్తు ఆ సమయంలో అక్కడ ఎవరూ జనసంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అదే సమయంలో కోలంక రోడ్ లో ప్రయాణిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అప్రమత్తమై అధికారులను పిలిపించి దగ్గరుండి, చెట్టును తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి దగ్గరుండి సహాయకచర్య లో పాల్గొనడంతో ఆగ మేఘాల మీద చెట్టును యంత్రాలతో తొలగించారు. అలాగే గొల్లపాలెంలో కూడా చెట్లు కూలడంతో మంత్రి సుభాష్ అధికారులను అప్రమత్తం చేసి దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి మండలంలోని పలు పునరావాస కేంద్రాలను సందర్శించి ప్రజలకు ధైర్యం చెప్పారు. విపత్కర పరిస్తితులను ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వ ̌న్నద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.

## టీడీపీ సీనియర్ నాయకులు దయచేసి గుర్తించండి మహాప్రభువు



దేవీపట్నం / పల్నాటి సాక్షి అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం మండలం లో టీడీపీ అనుబంధ సంఘాల (%ాా%)కమిటీలు ఏర్పాటుపై స్వచ్ఛత లేదని ప్రశ్నించిన సీనియర్ టిడిపి నాయకుడు నీటి సంఘాల అధ్యక్షుడు చవలం రామకృష్ణ దొర మాట్లాడుతూ(%ాా% ) సీనియర్స్ టీడీపీ నాయకులకు తెలియపరచ్చ కుండా టీడీపీ మండల అధ్యక్షుడు గోళ్ళ చంటిబాబు కమిటీలు ప్రకటించటం బాధాకరం నిన్న కాక మొన్న వైసీపీ నుండి వచ్చినవాళ్లకు %ాా% కమిటీ అధ్యక్షులు గా మరొకరికి ఉపాధ్యక్షుడు గా నియమించ్చడం ఎంతో బాధాకరమైన విషయం అన్ని ఎస్టి టీడీపీ సీనియర్ నేత నీటి సంఘం అధ్యక్షుడు చవలం రామకృష్ణ దొర ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతంలో అసలు ఎస్టీ వాళ్లకె పార్టీ ప్రెసిడెంట్లు నియమించాలని అందుచేతనే గిరిజన నాయకులకు తెలియకుండా ఇష్టసరంగా పదవి ఇస్తున్నారని అన్నారు. మండలంలో పార్టీ పారంగా ఏ పదవులు ఇచ్చిన పక్షపాతం లేకుండా సీనియర్ నాయకులందరికీ తెలియపరిచి ఇస్తే మాకు ఎటువంటి బాధ ఉండదని అన్నారు. లేదు మా ఇష్ట సారంగా పదవులు ఇస్తామంటే ఊరుకోము టిడిపి పార్టీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అయినా %మీాా% గౌరవ శ్రీ మిరియాల శిరీష దేవి గారు, అయిన మండల స్థాయి నాయకులైన నాకు మంచి గౌరవం ఇకనుంచైనా పార్టీ కార్యకర్తలందరికీ కలుపుకొని పోవాలని పార్టీ ప్రెసిడెంట్ గా మంచి పేరు తెచ్చుకోవాలని చవలం రామకృష్ణ దొర తెలిపారు. టీడీపీపార్టీ పుట్టినప్పుడు నుండి సీనియర్ నాయకులు చాలా మంది ఉన్నారు వాళ్లని గుర్తుపెట్టుకోండి పార్టీ మరి మన పార్టీ లోకి వచ్చిన వాళ్ళకి ఒక సంవత్సరం గేపు ఇవ్వండి ఆతరవాత నిర్ణయలు తీసుకోవాలి అన్ని అన్నారు. జెండా పాటుకొన్ని మోసిన వాళ్లకు చిన్న చిన్న పదవులు కట్టపెట్టటం న్యాయమేనా? అన్ని అలాగే గండి మీద ఉన్న నాలుగు పంచాయతీల టీడీపీ నాయకులు కు అయితే దూరం కానీ , చుట్టుపక్కల పంచాయతీలో ఉన్నా వాళ్ళకి దూరం కాదుఅన్ని అయిన టిడిపి కార్యకర్తలకు తెలియపరచకపోవడంతో పాటు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చెయ్యకుండా మాకు కూడా చెప్పకపోవడం అనుబంధ సంఘాల (%ాా%) కమిటీలు ప్రకటించడం చాలా బాధాకరమైన విషయం అన్ని అన్నారు. అలాగే పార్టీ లో సీనియర్ నాయకుల మధ్య మండల అధ్యక్షుడుకు మధ్య మనస్వాదాలు ఎక్కువ అవుతాయి అన్ని భావిస్తూ పార్టీనీ బలపార్చలి అన్నీ ఆయన అన్నారు.

## 'మోంతా తుఫాన్' ప్రభావంపై సమీక్ష

## – ప్రాణ నష్టం నివారణకు అత్యధిక ప్రాధాన్యత





పల్నాటి సాక్షి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా సూళ్లూరుపేట, మంగళవారం రోజున మధ్యాహ్నం 2:30 'మోంతా తుఫాన్' ప్రభావం, వరద పరిస్థితుల నేపథ్యంలో సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డా. నెలవల విజయశ్రీ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. క్షేత్ర స్థాయి పరిశీలన డా. విజయశ్రీ గారు దొరవరిసత్రం మండలంలోని తనయాలి వంతెన తో పాటు, సూళ్లూరుపేట మండలంలోని మంగళంపాడు, దొండ కలువ ప్రాంతాలను సందర్శించి, ప్రస్తుత పరిస్థితులను, రెస్క్యూ ఆపరేషన్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ పర్యటనలో నదీ, కాలువల నీటి మట్టాలు, ముంపు పరిస్థితులు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. అధికారులతో సమీక్ష ఈ కార్యక్రమంలో ఆర్డిఓ , సి ఐ, మండల ప్రత్యేక అధికారులు, ఎం ఆర్ ఓ , అలాగే నీటి పారుదల శాఖ, వైద్య శాఖ, వ్యవసాయ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అధికారులు సమన్వయంతో చేపడుతున్న సహాయక చర్యలపై ఎమ్మెల్యే సంపూర్ణ సంతృప్తి వ్యక్తం చేశారు. డా. నెలవల విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యంగా ఈ అంశాలను వెల్లడించారు ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యం: "మా నాయకులు నారా చంద్రబాబు నాయుడు మరియు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి అధికారి సిద్ధంగా ఉన్నారు. ప్రజల భద్రత ఒక్కటే మా ప్రథమ లక్ష్యం నష్టం నివారణ ఇప్పటివరకు నియోజకవర్గంలోని ఆరు (6) మండలాల్లో ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకపోవడం సంతృప్తికరం ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి పునరావాస ఏర్పాట్లు అత్యవసర పరిస్థితుల్లో ప్రజల కోసం అన్ని తాత్కాలిక పునరావాస కేంద్రాలను పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచామని తెలిపారు. ప్రజలకు కీలక సూచనలు ఎమ్మెల్యే డా. విజయశ్రీ నియోజకవర్గ ప్రజలకు చేసిన ముఖ్య విజ్ఞప్తి: సురక్షిత ప్రాంతాలకు తరలింపు: అత్యవసర పరిస్థితుల్లో ప్రమాదకరమైన ప్రాంతాల్లో ఉండకుండా, వెంటనే అధికారులు సూచించిన సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లండి. అప్రమత్తత: రాబోయే 24 గంటలు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలి, ముఖ్యంగా తక్కువ ఎత్తులో ఉండే ప్రాంతాల పజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సమాచారం అందించండి ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటుంటే, తక్షణమే హెల్ప్‌లైన్‌లకు స్థానిక అధికారులకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు సమాచారం అందించగలరు. "ప్రతీ ప్రాణం మాకు విలువైనది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది," అని డా. నెలవల విజయశ్రీ హామీ ఇచ్చారు.

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన ఏవో జోకా అమృత





ప్రత్తిపాడు,(పల్నాటి సాక్షి): తుఫాన్ కారణంగా తడిచిన, నేలకొరిగిన వరి పంటలపై రైతులు 5 శాతం ఉప్పునీరు పిచికారి చేయాలని ప్రత్తిపాడు మండల వ్యవసాయ అధికారి అమృత తెలిపారు.మంగళవారం ప్రత్తిపాడు మండలంలోని పలు ప్రాంతాల్లో వరి పొలాలను ఆమె పరిశీలించారు.నేలకకొరిగిన పంటల పొలాలకు రైతులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు ప్రధానంగా పొలంలో నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలని అలాగే పొలంలో కాలువలు ఏర్పాటు చేసి నీటిని వెంటనే బయటకు పంపే మార్గాలు ఏర్పాటు చేయాలని రైతులకు సూచించారు.పంట పడిపోతే వరి పంట పడిపోయిన చోట్ల నిలబెట్టి కట్టాలని,తడిచిన వరి కంకులపై 5 శాతం ఉప్పు ద్రావణం (50గ్రా కల్లు ఉప్పు/ లీటరు నీటికి) కోసిన పనలపై పిచికారి చేయడంతో పంట పాడవకుండా ఉంటుందని వ్యవసాయ అధికారిణి జోకా అమృత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలంకలో తుఫాన్ పునరావాస కేంద్రం ఏర్పాట్లను పర్యవేక్షించిన టీడిపి నాయకులు

## నులుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు



కరప , పల్నాటి సాక్షి :- మొంథా తుఫాన్ ప్రభావంతో ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్న మండల పరిధిలోని ఉప్పలంకలో గ్రామ ప్రజల సురక్షిత నివాసార్థం ప్రత్యేక పునరావాస కేంద్రం ఏర్పాటు చేయబడింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం ఉప్పలంక తుఫాన్ షెల్టర్ వద్ద ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని స్వయంగా పరిశీలించారు. మండల తహశీల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్ ఇప్పటికే తరలించిన కుటుంబాల సంఖ్య, షెల్టర్ కేంద్రానికి చేరుకున్న ప్రజల వివరాలు, ఆహారపానీయాల సరఫరా వంటి అంశాలపై పూర్తి సమాచారం సేకరించారు. ప్రస్తుతం తుఫాన్ తీవ్రత దృష్ట్యా సుమారు వందమంది ఈ పునరావాస కేంద్రంలో సురక్షితంగా నివసిస్తున్నట్లు తెలిపారు.రెవెన్యూ, పంచాయతీ, వైద్య, విద్యుత్, పోలీసు శాఖల సమన్వయంతో త్రాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు, ఆహారం, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు సిద్ధం చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. తుఫాన్ తీవ్రత పెరిగిన సందర్భంలో మత్స్యకారులు, తీరప్రాంత ప్రజలు సురక్షితంగా ఉప్పలంక తుఫాన్ షెల్టర్ కేంద్రాలకి తరలిరావాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.ప్రజలను ఆపదలో ఆదుకోవడంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరప టీడీపీ సీనియర్ నాయకులు దేవు వెంకటేశ్వరరావు (వెంకన్న), సంగాని బాలసుబ్రమణ్యం (మహేష్), గేదెల సత్తిబాబు, బొమ్మిడి తాతారావు, సంగాడి శ్రీను, గేదెల కరుణ కుమార్, మల్లాడి రాంబాబు, పంతాడి దుర్గారావు, బొమ్మిడి వీరబాబు, రేకాడి వీరబాబు, పంతాడి ప్రసాద్, కొల్ల ప్రసాద్, పెనుపోతుల శివ తదితరులు పాల్గొన్నారు.

## మొంధ్దా భారీ వర్షాల వల్ల పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

## నాయుడుపేట పేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక.



పల్నాటి సాక్షి నాయుడుపేట ప్రతినిధి తిరుపతి జిల్లా పరిధిలోని నాయుడుపేట పురపాలక సంఘం పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొంథా తుఫాను నేపథ్యంలో విస్తారంగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక మంగళవారం విజ్ఞప్తి చేశారు.ముందా తుఫాన్ ప్రభావం సోమ,మంగళ, బుధ వారాలలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్నందున భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని ఇప్పటిదాకా వాతావరణ శాఖ అధికారులు ప్రకటిస్తూ ప్రజలు లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరు బయటకు వెళ్ళవద్దని ఆమె సూచించారు. తుఫాను కారణంగా ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలనీ అన్న ప్రజలను కోరారు..

## తుఫాను హెచ్చరికలతో వరదయ్యపాలెం మండలంలో

## అధికారులు అప్రమత్తంగా ఉన్నారు – ఎమ్మార్వో సుధీర్ రెడ్డి



పల్నాటి సాక్షి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ తిరుపతి జిల్లా వరదయపాలెం మండలంలోని అన్ని శాఖల అధికారులను సిబ్బందిని సమన్వయపరచుకొని అప్రమత్తంగా ఉన్నాం ఎలాంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నాం బి ఎమ్మార్వో వరదయ్యపాలెం మందా తుఫాన్ హెచ్చరికలతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వరదయ్యపాలెం మండలంలో అన్ని శాఖల అధికారులతో కలిసి అప్రమత్తంగా ఉన్నామని, లోతట్టు ప్రాంతాలలో పర్యటిస్తున్నామని వాగులు వంకలు, చెరువుల వద్ద ఎప్పటికప్పుడు పరిస్థితిని ఆరా తీస్తున్నామని, ఎలాంటి ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పునరావాస కేంద్రాలు కూడా ఏర్పాటుచేసి ఒకవేళ తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటే లోతట్టు ప్రాంత ప్రజలను అక్కడికి తరలించి, వారికి కావలసిన సదుపాయాలను ముందుగానే ఏర్పాటు చేసుకున్నామని వరదయ్యపాలెం ఎమ్మార్వో సుధీర్ రెడ్డి తెలిపారు ఏది ఏమైనా మరోవైపు ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య జాగ్రత్తలు కచ్చితంగా పాటించాలని దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు చిన్న పిల్లలు మరి ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాల ఉండాలని, రహదారులపై పొంగి పొర్లుతున్న వాగులు, వంకల వద్దకు వెళ్లకూడదని దాటే ప్రయత్నం చేయకూడదని, విజ్ఞప్తి చేశారు

## ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు

## ప్రజలకు భరోసాగా నిలుద్దాం

– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కు మంత్రి సుభాష్ ఆదేశాలు



అమలాపురం, పల్నాటి సాక్షి :- తుఫాను పట్ల ప్రజల్లో భయాందోళనలు లేకుండా జిల్లా యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాలకు సూచించారు. తుఫాను సహాయక చర్యల్లో భాగంగా మంత్రి సుభాష్ కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రిగా అధికారులతో మంగళవారం ఉదయం సమీక్షించి తధానంతరం కోనసీమ జిల్లాలో పలు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ కు పలు సూచనలు చేశారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు నాణ్యమైన భోజనం, మంచినీరు, పాలు, అవసరమైన వారికి మందులు అందించాలన్నారు. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, గర్భిణీ స్త్రీలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని అన్నారు. తుఫాను తీరం దాటిపోయే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు మంత్రి సుభాష్ కు వివరించారు. అన్ని శాఖల అధికారులను సమన్వయ పరిచి సహాయక చర్యలు చేస్తున్నామన్నారు. కాట్రేనికోన,ఐ పోలవరం, సఖినేటిపల్లి, మల్కిపురం, ఉప్పలగుప్తం, కొత్తపేట మండలాల్లో సుమారు 7000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించమన్నారు. తీర ప్రాంతాల్లో మెరైన్ పోలీసులతో పాటు సుమారు 150 గ్రామ సచివాలయంలో ఉన్న మహిళా పోలీసులతో గస్తీ నిర్వహించామన్నారు. కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు తుఫాను పరిస్థితులను అంచనా వేస్తు ప్రజలను అప్రమత్త%శీ% చేస్తున్నామని మంత్రి సుభాష్ కు వివరించారు.

## కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయడాన్ని ఖండిస్తూ ప్రకాశం జిల్లా దర్శి లో ఎస్సి సెల్ ఆధ్వర్యంలో నిరసన

– పాల్గొన్న ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు. జి దేవప్రసాద్





దర్శి అక్టోబర్ 28.పల్నాటి సాక్షి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడాన్ని ఖండిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు టి జె ఆర్ సుధాకర్ బాబు ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దర్శి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం దర్శి ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. మొదట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.దర్శి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గల్లెపోగు ఏనుదానం అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.కార్యక్రమం లో ఎస్సీ సెల్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు గాలిమూటి దేవ ప్రసాద్,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ఇత్తడి దేవదానం, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కంభంపాటి సన్నిబాబు, ఎస్సీ సెల్ కురిచేడు మండల అధ్యక్షులు కె. నాగేశ్వరరావు, దొనకొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండలరావు, నాయకులు కొడవటి జాన్ తదితరులు పాల్గొన్నారు,

## తుఫాన్ నేపథ్యంలో పునరవాస కేంద్రాలను పరిశీలించిన: నా మన



బాపట్ల పల్నాటి సాక్షి అక్టోబర్ 28, బాపట్ల నియోజకవర్గం లోని మొంథా తుఫాన్ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాలలో ఉపముఖ్యమంత్రి మరియు జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కొండుబొట్లపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బాపట్ల పట్టణం ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల నందు ముందస్తు చర్యల లో భాగంగా ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలలో సౌకర్యాలను పరిశీలించి సహాయక చర్యల్లో భాగంగా బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో చిన్నపిల్లలకు వృద్ధులకు మరియు వికలాంగులకు బిస్కెట్లు పంపిణి చేసారు. అక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి వారితో మాట్లాడి అన్ని విధాల వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలేరమ్మ తల్లి దేవస్థానం కోశేధికారి రాగం శివరాంప్రసాద్, బాపట్ల పట్టణ జనసేన నాయకులు షేక్ ఆసిఫ్, నామన శ్యామ్ కుమార్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్వరి గిరిని అభినందించిన ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు..


– రానున్న రోజుల్లో ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్ష.
– జాతీయ స్థాయి అండర్-19 తైక్వాండో పోటీలకు ఎంపికైన చీరాల విద్యార్థులు..



చీరాల పల్నాటి సాక్షి అక్టోబర్ 28, ఆత్మరక్షణలో భాగంగా ఆత్మ విశ్వాసం పెంపొందించే క్రీడలలో అతి ముఖ్యమైన క్రీడా తైక్వాండో అటువంటి క్రీడా పోటీలకు చీరాల ప్రాంతం నుండి నలుగురు క్రీడాకారులు ఎంపిక అవడంపై సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు అభినందనలు తెలిపారు .తమ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూప్ చదువుతున్న మంకెన కల్వరి గిరి ఇటీవల జరిగిన ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలలో గోల్డ్ మెడలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా మంగళవారం కళాశాలలో అభినందించారు. సెయింట్ మార్క్స్ సెంటినరీ లూథరన్ చర్చ్ సంఘ కాపరి పిల్లి దేవదాసు, అడిషనల్ పాస్టర్ పి. నాని బాబు, దైవ ఆశీర్వాదాలు అందజేశారు.

## మొంథా తుఫాను ప్రభావం ఎదుర్కొనేందుకు ఆర్డీవో చర్యలు ముమ్మరం..

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆర్డిఓ.





బాపట్ల పల్నాటి సాక్షి అక్టోబర్ 28, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తున్న 'మొంథా' తుఫాను నేపథ్యంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా సహాయక చర్యలు ముమ్మరం చేశారు. క్షేత్రస్థాయి పర్యటనలు. చెరువులు, కాలువలు, లోతట్టు ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, నీటి నిల్వ సామర్థ్యం వంటి వివరాలను తెలుసుకుంటున్నారు. అధికారులతో సమీక్షలు. జిల్లా మరియు మండల స్థాయి అధికారులతో నిరంతరం టెలీకాన్ఫరెన్స్‌లు, సమావేశాలు నిర్వహిస్తూ, సహాయక చర్యలపై దిశానిర్దేశం చేస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు: ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలోని ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. కంట్రోల్ రూమ్‌లు తుఫాను పరిస్థితిని పర్యవేక్షించడానికి మరియు సహాయక చర్యలను సమన్వయం చేయడానికి కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, వాటి ద్వారా తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ ఇబ్బందులు, రోడ్లపై నీరు నిల్వ వంటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం, అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉ ండి, ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

## బాపట్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు..

– 24ఐ7 ప్రజలకు అందుబాటులో ఉండే పోలీస్ కమాండ్ కంట్రోల్ నెంబర్ 8333813228..
– సబ్ డివిజన్ పరిధిలో కూడా కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు..
– లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను సురక్షితమైన పునరావాస కేంద్రాలకు తరలిస్తున్న పోలీస్ అధికారులు.
– ఎస్.డి.ఆర్.ఎఫ్, 12 క్విక్ రియాక్షన్, 4 స్పెషల్ రెస్పాన్స్ బృందాలతో జిల్లా పోలీస్ యంత్రాంగం సంసిద్ధంగా ఉంది..
– జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్..



బాపట్ల పల్నాటి సాక్షి అక్టోబర్ 28, ఎటువంటి విపత్కర పరిస్థితులలోనైన ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం అన్ని విధాల సంసిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. మొంథా తుఫాను మరింత బలపడి, బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకూడదనే ముఖ్య ఉద్దేశంతో తగిన ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. లోతట్టు ప్రాంతాలలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, అక్కడ నివాసముంటున్న ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. తుఫాను ఎక్కువగా ప్రభావం చూపడానికి అవకాశం ఉన్న ప్రదేశాలలో ఎస్.డి.ఆర్.ఎఫ్, క్విక్ రియాక్షన్ బృందాలను ఏర్పాటు చేశారు. చీరాల, రేపల్లె, నిజాంపట్నం ప్రాంతాలలో ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలను పంపారు. 8 క్విక్ రియాక్షన్ బృందాలను సబ్ డివిజన్ పరిధిలో అందుబాటులో ఉంచినట్లు ఎస్పీ తెలిపారు. మరో 4 క్విక్ రియాక్షన్ బృందాలను, 4 స్పెషల్ రెస్పాన్స్ బృందాలను హెడ్ క్వార్టర్లో సిద్ధంగా ఉంచమని తెలిపారు. ప్రజలకు అత్యవసర సమయంలో వేగవంతంగా పోలీస్ శాఖ సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. 24ఐ7 పోలీస్ అధికారులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలకు ఏదైనా ఇబ్బంది ఎదురైనా లేదా పోలీస్ శాఖ సహాయం అవసరమైనపుడు 8333813228 నంబర్‌కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. అదేవిధంగా చీరాల, బాపట్ల, రేపల్లె సబ్‌డివిజన్‌ల పరిధిలో కూడా నోడల్ అధికారులను నియమించి కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామన్నారు. చీరాల సబ్‌డివిజన్ – వి. నాగ శ్రీను (ఎస్ఐ చీరాల 2 టౌన్) – 9121104793. బాపట్ల సబ్‌డివిజన్ – ఎం. విజయ్ కుమార్ (ఎస్ఐ బాపట్ల టౌన్) – 8978777298. రేపల్లె సబ్‌డివిజన్ – పి. రవి ప్రసాద్ (సీసీ డీఎస్పీ రేపల్లె) – 9032030919. ఫోన్ నెంబర్లకు చేయాలని తెలిపారు.

## మొంద్ధా తుఫాన్ ప్రభావంతో ప్రజలు జాగ్రత్తగా వుండాలి..

## – నాయుడుపేట అర్బన్ సీఐ బాబి



పల్నాటి సాక్షి / నాయుడుపేట ప్రతినిధి తిరుపతి జిల్లా నాయుడుపేట అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొంథా తుఫాన్ ప్రభావంతో రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలలోని ప్రజలు విపత్కర పరిస్థితిలు ఎదుర్కొంటుంటే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన సిఐ బాబి...

## మొంథా తుఫాన్ పునరవాస కేంద్రాలను పరిశీలించిన అధికారులు..





పిట్టవానిపాలెం పల్నాటి సాక్షి అక్టోబర్ 28, మొంథా తుఫాన్ తీవ్రత దృష్ట్యా పిట్టలవారిపాలెం, మండలం మంతెనవారిపాలెం మరియు చందోలు పునరావాస కేంద్రాలను ఎమ్మార్వో, ఎంపీడీవో, చందోలు ఎస్సై, మండల అధికారులు కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వసతి, ఆహారం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలను పరిశీలించారు. పునరావాస కేంద్రాలకు తరలించబడిన ప్రజలను పరామర్శించి, వారి అవసరాలను తెలుసుకున్నారు. తుఫాన్ ప్రభావం పూర్తిగా తగ్గే వరకు కేంద్రాల్లోనే ఉండాలని ప్రజలకు సూచించారు. అదేవిధంగా గ్రామాల్లోని లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించి, అవసరమైన చోట్ల తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

## కాల్వలు తవ్వి వర్షపు నీటిని బయటకు పంపిస్తున్న ఎంపీపీ మోపిదేవి హరినాద్ బాబు.



రేపల్లె, పల్నాటి సాక్షి (అక్టోబర్ 28): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నిజాంపట్నం గ్రామంలో రహదారులు, డొంకలు, నీట మునిగాయి. ఈ ప్రభావం వల్ల ప్రజల రాకపోకలకి ఇబ్బందికరంగా మారడంతో మంగళవారం ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు వర్షం, గాలులు వీస్తున్నప్పటికీ లెక్కచేయకుండా గ్రామంలో పర్యటించి ఎక్కడెక్కడ వర్షపు నీరు అధికంగా ఉన్నాయో పరిశీలించారు. ఈ మేరకు ఆయన నిజాంపట్నం ఎస్టి కాలనీలోని నిలిచిన వర్షపు నీటిని పరిశీలించి ఏకలవ్య విగ్రహం వద్ద నుండి రహదారి ప్రక్కనే కాలువలు తవ్వి నీటిని బయటకు పంపి ఏర్పాటు చేస్తున్నారు. మరియు తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందువల్ల ప్రజలు ఎవరు బయటకు రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఉ పసర్పంచ్ మోపిదేవి మార్కండేయులు, ఎంపీటీసీ, నాజర్ ఖాన్, పంచాయతీ నెంబర్లు అక్క రాజు, పార్క్ మేస్త్రి, భాషా, శ్రీను, తదితరులు ఉన్నారు.

# మొంథా తుఫాన్ గురించి సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దు..

- ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాము..
- ప్రభుత్వం, వాతావరణ శాఖ లేదా పోలీస్ శాఖ అధికారుల అధికారిక ప్రకటనలు మాత్రమే విశ్వసించాలి..
- జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్




బాపట్ల పల్నాటి సాక్షి అక్టోబర్ 28, మొంథా తుఫాన్ గురించి సోషల్ మీడియా వేదికలో వస్తున్న అసత్య ప్రచారాలను, వదంతులను లేదా భయాందోళన కలిగించే పోస్టులను నమ్మవద్దని, అలాంటి విషయాలను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే లేదా ఫార్వర్డ్ చేసే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మొంథా తుఫాన్ వంటి విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు భద్రత కల్పించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన ముందస్తు చర్యలు తీసుకున్నదని తెలిపారు. అయితే, కొంతమంది వ్యక్తులు దురుద్దేశపూర్వకంగా సోషల్ మీడియా వేదికగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా తప్పుడు వార్తలు, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. అటువంటి అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం, వాతావరణ శాఖ, లేదా పోలీస్ శాఖ నుండి అధికారికంగా వచ్చే ప్రకటనలనే విశ్వసించాలని సూచించారు. ఎవరైనా ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా అసత్య ప్రచారాలు చేయడం, వదంతులను వ్యాప్తి చేయడం, లేదా ఫార్వర్డ్ చేయడం చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమాచారాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడానికి లేదా ఫార్వర్డ్ చేయడానికి ముందు, దాని వాస్తవికతను సంబంధిత అధికారుల వద్ద నిర్ధారించుకోవాలని ఎస్పీ గారు తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావం తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలకు అవసరమైన సహాయం అందించడానికి పోలీస్ యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉందన్నారు. ఏదైనా పోలీస్ సహాయం అవసరమైతే, వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 112 కి లేదా బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం కమాండ్ కంట్రోల్ నెంబర్ 8333813228 కు కాల్ చేయాలని తెలిపారు.

# ఉప్పుటూరులో మళ్లీ ప్రభుత్వ హోమియో వైద్య సేవలు: డాక్టర్ దాస చంద్రశేఖర్



పర్చూరు పల్నాటిసాక్షిఅక్టోబర్ 28, పర్చూరు మండలం పీహెచ్సీ డాక్టర్ల సమ్మె చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం తాత్కాలికంగా ఉప్పుటూరు హోమియో వైద్యశాల వైద్యులు డాక్టర్, దాస చంద్రశేఖర్‌ను చెరుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేసిన విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా ఉప్పుటూరు మరియు పరిసర గ్రామాల ప్రజలు హోమియో వైద్యం అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉప్పుటూరులో 25వ తేదీన ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్ శంకుస్థాపన కార్యక్రమానికి వచ్చిన జిల్లా కలెక్టరును స్థానిక పేషెంట్లు కలసి మా హోమియో డాక్టర్ మాకు కావాలి అని విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. ఇక సోమవారం పీహెచ్సీ డాక్టర్లు సమ్మె విరమించి విధుల్లో చేరడంతో డాక్టర్ దాస చంద్రశేఖర్ తిరిగి ఉప్పుటూరి హోమియో వైద్యశాలలో విధులు చేపట్టారు. నేటి మంగళవారం నుంచి ప్రభుత్వ హోమియో వైద్య సేవలు యథావిధిగా కొనసాగనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఇకపై ఇబ్బంది పడకుండా ప్రభుత్వ హోమియో వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ఎన్టీఆర్ నగర్ (పాత జగన్ కాలనీ)లో మౌలిక వసతులు కల్పించాలంటూ ధర్నా



రేపల్లె పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ (పాత జగన్ కాలనీ) లో తుఫాను సందర్భంగా సమస్యలు పరిష్కరించాలని సిపిఎంగా సచివాలయం వద్ద ధర్నా

రేపల్లె,పల్నాటి సాక్షి ( అక్టోబర్ 28 ): ఇళ్లల్లో నుంచి బయట రోడ్డు మీద నడవడానికి వీలులేకుండా మోకాళ్ళ లోతు నీళ్లు నిలువ ఉండటం, రాత్రిపూట వీధిలైట్లు వెలగకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ కనీసం త్రాగటానికి నీళు కోడా లేవని కనీస సదుపాయాలు కల్పించేలాగా అధికారులు పట్టించుకోవట్లేదని నిరసనగా పేదలు ప్రదర్శనగా 18వార్డు సచివాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి ఆర్డీవో రామలక్ష్మి కి వినతిపత్రం అందజేశారు. సమస్యలను ఫోన్ ద్వారా ఆర్డీవో రామలక్ష్మి, కమిషనర్ కె.సాంబశివరావు కి తెలియజేయగా స్పందించి వెంటనే ఎన్టీఆర్ నగర్ కి వచ్చిన ఆర్డీవో సమస్యలను పరిశీలించి,పరిష్కరిస్తామని, తక్షణం చేయగలిగేవి చేపిస్తాం తుఫాన్ అనంతరం మౌలిక సదుపాయాలు కల్పించేలాగా అధికారులతో మాట్లాడుతామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి సీహెచ్.మణిలాల్ మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా ఏర్పడిన కాలనీలో పేదల అత్యధిక మంది నివాసం ఉంటున్నారు.తుఫాను ప్రభావం అప్పుడేనా అధికారులు పర్యటించకపోవడం కనీసం నడవడానికి వీలులేక రోడ్లమీద నీళు ఉండకుండా జెసిబి ద్వారా గుంతలు సరి చేయించడం,రోడ్ల మీద ప్రజలు నివాసులు మధ్య నీళ్లు మోటారు ద్వారా తోడటం లాంటి చర్యలు తీసుకోక పోవడంతో గత 3రోజుల నుండి పేదలు, వృద్ధాప్యంలో ఉన్నవాళ్లు తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారన్నారు. 2వేల కుంటబాలు నివాసం ఉంటున్న పాత జగన్ కాలనీలో రోడ్లమీద మెరకలతోలకపోవటం,డ్రైనేజీ సదుపా ఏర్పాటు చేయకపోవడం,వీధి దీపాలు నిరంతరం వెలిగించకపోవడం వల్ల ఈ తుఫాను సమయంలో మోకాళ్ళ లోతు నీళ్లలో పాములు మధ్య తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు పర్యటించాలని కనీసం నివాస సదుపాయాలు కల్పించాలని కోరారు.తుఫాను వల్ల పనులుకి వెళ్లలేక జీవనం స్పందించి పోయి ఇబ్బందులు పడుతున్న పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ లో నివాసం ఉంటున్న పేదలు అందరికి నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలనికోరారు. కమిషనర్ కె.సాంబశివరావు వార్డులో పర్యటించి సమస్యలు పరిష్కారం కోసం తక్షణం చేయగలిగేవి చేస్తాము అని అన్నారు. కార్యక్రమంలో పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ కన్వీనర్ వి.ధనమ్మ,కమిటీ సభ్యులు కే.నాంచారమ్మ,ఫర్జానా, వీరాంజనేయులు,ఐద్వా (అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం) రేపల్లె అధ్యక్షురాలు ఎస్ కే.షకీరా,డివైఎఫ్ఐ అధ్యక్షులు సీహెచ్.ప్రకాష్,సిపిఎం నేతలు కె. రమేష్,జి.దానియేలు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నేపథ్యంలో పునరావాస కేంద్రాలను పరిశీలించిన: ఎమ్మెల్యే కొండయ్య





చీరాల పల్నాడు సాక్షి అక్టోబర్ 28, చీరాల నియోజకవర్గంలోని మొంథా తుఫాన్ కారణంగా వరదకు గురయ్యే సెంటెన్స్ స్కూల్ ,చేనేతపురి కాలనీ, తోటవారిపాలెం చంద్రమౌళి కాలనీ, దేశాయిపేట పంచాయితీ నవజ్యోతి కాలనీ నందు, ప్రజలకోసం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన సధుపాయాలు తెలుసుకున్నారు, వారికి స్వయంగా భోజనం వడ్డించి అందరితో కలిసి భోజనం చేశారు. మరియు మెడికల్ ఎక్యూప్మెంట్ ని పరిశీలించారు.. తర్వాత చీరాల మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. లోటత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని చెప్పారు . ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రశేఖర్, ఎమ్మార్వో గోపికృష్ణ, ఏపీఎం మధుసూదన్, అధికారులు, పాల్గొన్నారు.

# తుఫాన్ నేపథ్యంలో పేదలకు నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రభుత్వం అందించాలి



కొల్లూరు /పల్నాటి సాక్షి పునరావాస కేంద్రాలలో నాణ్యమైన భోజనం కల్పించాలి సిపిఎం పార్టీ డిమాండ్ రాష్ట్రంలో మొ%శీ%దా తుఫాన్ కొనసాగుతున్న భాగంగా బాపట్ల జిల్లా కొల్లూరు మండలంలో సిపిఎం పార్టీ బాపట్ల జిల్లా కార్యవర్గ సభ్యులు టి కృష్ణమోహన్, మండల నాయకులు బోనిగల సుబ్బారావు పలు ప్రాంతాల్లో పర్యటించారు ... ...పూరి ఇళ్లల్లో డ్రైనేజీ కాలువ కట్టల పైన ఉ న్నటువంటి పేదలందరినీ పునరావస్ కేంద్రానికి వెంటనే వెళ్లాలని ఆయన తెలిపారు అనంతరం కొల్లూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాన్ని పరిశీలించారు నాణ్యమైన భోజనాన్ని పెట్టాలని అన్నారు .. ఏ అవసరం వచ్చినా ప్రభుత్వ అధికారులకు వెంటనే చెప్పాలని పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు చెప్పటం జరిగినది ..ప్రజ లు బయటికి వెళ్లొద్దని తెలిపారు ఈ తుఫాను వల్ల ఈ రాత్రికి ఎక్కువ ప్రమాదం వచ్చే అవకాశం ఉందని ప్రజలందరూ ఇళ్లల్లో నుంచి బయటకు రావద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులను పేదలను ఉదారంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు

# శాశ్వత భవన నిర్మాణాలకు కృషి చేస్తాం

- విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న మంత్రి సవిత
- విద్యార్థుల తో కలసి భోజనం చేసిన మంత్రి వర్యులు సవిత శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ
- పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు





సత్తెనపల్లి /రాజుపాలెం / పల్నాటి సాక్షి మొంథా తుఫాన్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి, వార్డెన్లు, 24 గంటలు హాస్టళ్లలో ఉండాల్సిందే.విద్యార్థులకు కాచి చల్లార్చిన నీరు, తాజా ఆహారం మాత్రమే ఇవ్వాలి. హాస్టళ్ల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.విద్యార్థుల్లో అనారోగ్య లక్షణాలు తక్షణమే వైద్యం అందించాలి మంత్రి సవిత రాజుపాలెం, సత్తెనపల్లి నియోజకవర్గంలోని రాజుపాలెం కేంద్రంగా బిసి బాలుర వసతి గృహం, మహాత్మ జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహాలకు శాశ్వత భవన నిర్మాణాలకు కృషి చేస్తానని బీసీ వెల్ఫేర్ మంత్రి సవితగారు చెప్పారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో శిధిలావస్థకు గురైన బీసీ బాలుర వసతి గృహాన్ని ఆమె పరిశీలించారు ఈ సందర్భంగా మంత్రి సవిత వసతి గృహంలోని గదులు లోపలికి వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఈ వసతి గృహంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని అధికారులను అడిగారు 120 మంది పిల్లలు ఉన్నారని సమాధానం చెప్పడంతో ఎక్కువ మందే ఉన్నారు, వారందరిని సురక్షిత భవనంలోకి తరలించాలని ఆదేశించారు. సురక్షిత భవనమును తీసుకొని పిల్లలందరినీ అందులోకి తరలించాలని చెప్పారు. సంబంధిత శాఖ అధికారి ఈ భవన మరమ్మత్తుల నిమిత్తం రూ 4 లక్షలు పైన నిధులు మంజూరయ్యా అని చెప్పగా ఈ వసతి గృహానికి రూపాయి ఖర్చుపెట్టిన వేస్ట్ అని అన్నారు వెంటనే భవనమును అద్దెకు తీసుకొని పిల్లలను అందులోకి మార్చాలని చెప్పారు నూతన భవన నిర్మాణానికి ఇక్కడ ఎంత స్థలం ఉందని వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ భవనం నిర్మాణం తో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సమీపంలో కేటాయించిన స్థలంలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహాన్ని కూడా నిర్మించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చదువుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.చదువుపైకూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో శిథిలవస్థలో ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని మంత్రి సవిత ,స్థానిక శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ తో కలిసి ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషికి ఆహారం తర్వాత చదువు ఎంతో అవసరమని చెప్పారు.శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ కోరిన విధంగా బీసీ బాలుర వసతి గృహం మహాత్మ జ్యోతిబా పూలే బాలికల వసతి గృహ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. వసతి గృహాన్ని పరిశీలించడానికి రావడం అభినందనయం. శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రస్తుతం నెలకొన్న వాతావరణ దృష్ట్యా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిసి వసతి గృహాల్లో పరిస్థితి ఎలా ఉందో చూడమని మంత్రి సవితకి చెప్పడంతోనే ఆమె స్వయంగా వచ్చి రాజుపాలెం లో ఉన్న బీసీ బాలుర వసతి గృహాన్ని పరిశీలించటం అభినందనీయమన్నారు. బీసీ బాలుర వసతి గృహంతో పాటు మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహ నిర్మించేందుకు హామీ ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తుఫాను పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

## కొల్లేరు ప్రజలను అప్రమత్తం చేస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ





కైకలూరు – పల్నాటి సాక్షి ప్రతినిధి మొంథా తుపాను పట్ల కొల్లేరు ప్రజలు నిర్లక్ష్యం వహించవద్దని, అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ కోరారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గ%శీ% మండవల్లి మండలం కొల్లేరు లంక గ్రామాలైన దెయ్యం పాడు, చింతపాడు, కొవ్వాడలంక, మణుగులూరు, నుచ్చుమిల్లి, ఇంగిలిపాకలంక, లోకుమూడి గ్రామాల్లో ఎమ్మెల్సీ జయమంగళ పర్యటించి తుఫాను వల్ల జరిగే నష్టాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను మైక్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తుఫాను 100 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని,బారీ వర్షం చోటు చేసుకుంటుందని ప్రజలంతా అప్రమత్తంగా ఉండి విద్యుత్ స్తంభాలు, తీగలు, సెల్ టవర్లు, చెట్లు కింద ఉండవద్దని జాగ్రత్తలు చెప్పారు. ఆస్తి, ప్రాణ నష్టం ఎక్కడ జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి లోతట్టు ప్రాంతాల్లో ముంపు బారిన పడే చోట లేకుండా సురక్షిత భవనాల్లో ఉండాలని సూచించారు. ఈ రెండు రోజులు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళద్దని, ముఖ్యంగా మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని కోరారు. ప్రతి ఒక్కరు వాతావరణ శాఖ హెచ్చరికలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు అధికారులు కొల్లేరు పెద్దలు పాల్గొన్నారు

## పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి సహాయంలిచేయుట అభినందనీయం.



కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి అక్టోబర్ 28 కర్లపాలెం మండలం పరిధిలో ఉన్న పునరావస కేంద్రాల్లో ఉన్న వారికి సహాయం చేయుట అభినందనీయమని బాపట్ల డి.ఎస్.పి జి రామాంజనేయులు అన్నారు.మంగళవారం ఎండి .మొహిద్దిన్ బేగ్ సహకారంతో కర్లపాలెంఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమక్షంలో మండల పరిధిలో ఉన్న లోతట్టు ప్రాంతమైన తుమ్మలపల్లి లో 50 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొహిద్దిన్ బేగ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటము మానవతా ధర్మమని అన్నారు.ఈకార్యక్రమంలో బాపట్ల సీఐ హరికృష్ణ, కర్లపాల్ ఎస్ఐ రవీంద్ర, కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు, మందపాటి పరమానంద కుమార్, కర్లపాలెం గ్రామ ఉపసర్పంచ్ పటాన్, అజీమ్ ఖాన్, సర్పంచి దబ్బకూటి ఏడుకొండలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈపురుపాలెం స్లైక్ కట్టర్ నుపరిశీలించిన: కావ్రూరి రమణారెడ్డి




చీరాల పల్నాడు సాక్షి అక్టోబర్ 28, చీరాల మండలం తుఫాన్ కారణంగా తోటవారిపాలెం పంచాయతీ పరిధిలోని పంట పొలాలు తీవ్రంగా నీటమునిగాయి. వైసీపీ రైతు విభాగం అధ్యక్షులు కావూరి రమణారెడ్డి అన్నారు. అయితే రైతులు చెబుతున్న ప్రకారం, ఈ పరిస్థితికి ప్రధాన కారణం కేవలం వర్షపాతం మాత్రమే కాకుండా, ఈపురుపాలెం స్ట్రైట్‌కట్ వద్ద కుందేరు నదికి కలిసే ప్రాంతంలో వరద నీటి ప్రవాహం సరిగా లేకపోవడం కూడా ఒక ప్రధాన కారణమని పేర్కొన్నారు. గతంలో ఈపురుపాలెం స్ట్రైట్‌కట్ వద్ద తలుపులు ఏర్పాటు చేసి, వరద సమయాల్లో వాటిని దిగబెట్టి, నీరు కుందేల్లోకి ఎక్కువగా చేరకుండా నియంత్రించేవారని తెలిపారు. ఇప్పుడు ఆ తలుపులు పాడైపోవడంతో మరియు పగిలిపోవడంతో, స్ట్రైట్‌కట్ నుండి వరద నీరు నేరుగా కుందేల్లోకి చేరి, తిరిగి పంట పొలాల్లోకి చేరుతుందని రైతులు వివరించారు. దీని ఫలితంగా బండారు నాగేశ్వరరావు కాలనీ, చేనేత కాలనీ ప్రాంతాల్లో కూడా నీరు నిలిచిపోవడం, పంటలు నష్టపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. రైతులు, స్థానిక నాయకులు డ్రైనేజీ శాఖ అధికారులు తక్షణమే కొత్త తలుపులను ఏర్పాటు చేసి, వరద నీరు సాఫీగా బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గండూరి వెంకట్రావు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజల భద్రతే ప్రధమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

## శాసనసభ్యులు వనమాడి కొండబాబు



కాకినాడ , పల్నాటి సాక్షి :- ప్రజల భద్రతే ప్రధమ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలతో, ఎటువంటి లోటు లేకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రజలు, ప్రభుత్వానికి సహకరిస్తూ, అధికారులు ఇచ్చే సూచనలు పాటిస్తున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. మొంథా తుఫాన్ కారణంగా రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ముంపుకు గురైన ప్రాంతాలను శాసనసభ్యులు వనమాడి కొండబాబు ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి డివిజన్ నందు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలు అందించడం జరుగుతుంది. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ మొంథా తుఫాన్ నేపథ్యంలో ఎటువంటి విపత్కర పరిస్థితులన్కైనా ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం యంత్రాంగం పూర్తి సిద్ధంగా ఉన్నదని, పరిస్థితిని అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, చెట్లు పడిపోవడం, నీరు నిలిచిపోవడం వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం జరుగుతుందన్నారు . ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్ విభాగాలతో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటు చేసి ఫిర్యాదు వచ్చినా వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందని, ముంపుకు గురైన ప్రాంత ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాల నందు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు . మరొక రెండు రోజుల వరకు ప్రజలు తమ ఇళ్లలో మంచినీరు, పాలు, బిస్కెట్లు ఇతర నిత్యావరాలు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఆమన్ జైన్, అరదాడి శివ, అంగాడి దుర్గారావు, ఎరిపిల్లి రాము, తెప్పల రామలింగేశ్వరరావు, గౌరుసు దుర్గారావు, గెద్దం పూర్ణచంద్రశేఖర్, పాలిక నాని, శ్రీనివాస్ చౌదరి, తాడిచర్ల వెంకటేశ్వరరావు, మూగు రాజు, మోస పేతురు, చొదుపిల్లి సతీష్, మాదే ఆంధ్రియ, కొడుకులపూడి శ్రీనివాస్, పినపోతు జీవారత్నం, పినపోతు రాము, పట్టా ధనలక్ష్మి, పాలిపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రంలో ఆయుష్ వైద్య శిభిరం




కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి అక్టోబర్ 28 కర్లపాలెం మండలం సముద్ర తీర ప్రాంతమైన పేరలి గ్రామంలో తుఫాను పునరావాస కేంద్రంలో ఆయుష్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడమైనదని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తరుణ వ్యాధులకు చికిత్సను తీసుకోవాలని పేరలి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ సిద్ధార్థ పాతూరి కోరారు. ముంతా తుఫాను నేపథ్యంలో పేరలి తుఫాన్ పునరావాస కేంద్రంలో ఆయుష్ శిబిరం వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని బాపట్ల జిల్లా డిఆర్డిఏ ఏపీడి శ్రీ సుబ్బారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను తీవ్రతను గుర్తించిన జిల్లా కలెక్టర్ శ్రీ వినోద్ కుమార్ గారి ఆదేశాల మేరకుతక్షణ వైద్య సహాయాన్ని సదుపాయాలను ఉంచడం జరిగిందని,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రాచీన ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ప్రజలకు చాలాఉపయోగపడుతుందని దీర్ఘకాలిక వ్యాధులలో ప్రాచీన ఆయుర్వేద వైద్యాన్ని మించిన మరొక విధానం లేదని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం డైరెక్టర్ బుల్లయ్య పాల్గొన్నారు.

## అధిక వర్షాల సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు

## మండల ఉద్యాన అధికారిణి అంజలి



పల్నాటి సాక్షి పిడుగురాళ్ల : పిడుగురాళ్ల మండలంలో జులకల్లు గ్రామంలోని మిరప పొలాలను మండల ఉద్యాన అధికారిణి అంజలి పరిశీలించి అధిక వర్షాల సమయంలో రైతులకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి మాట్లాడుతూ.. పొలంలో నిలిచిన నీటిని వెంటనే బయటకు పంపించే ఏర్పాటు చేయాలన్నారు. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదోయాలన్నారు. ఉరికెత్తిన పొలంలో మొక్కలు వెంటనే తేరుకోవడానికి లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా కలిపిన ద్రావణాన్ని వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. మొక్కలు వడబడి తలలు వాల్చినట్లయితే లీటర్ నీటికి ఐదు గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్, 19:19:19 – 5 గ్రాములు కలిపిన ద్రావణాన్ని 4-5 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. పై పాటుగా ఎకరానికి అదనంగా 50 కిలోల యూరియా,25 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ మరియు 200 కిలోల వేప పిండి వేయాలన్నారు. నేల అదునుకు వచ్చిన వెంటనే గొర్రు వేసి అంతర కృషి చేసినట్లయితే త్వరగా ఆరుతుందన్నారు. మొక్కలు తేరుకున్న తర్వాత అవసరాన్ని బట్టి సూక్ష్మ పోషకాల మిశ్రమం 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలన్నారు.అలాగే అరటి, బొప్పాయి తోటల్లో గాలికి చెట్లు పడిపోకుండా కర్రలతో ఊతం ఇవ్వాలన్నారు.అరటి, బొప్పాయి, మిరప, కూరగాయల తోటల్లో నీరు నిల్వ వుండటం వలన వేరుకుళ్ళు, తెగులు రాకుండా కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా మాంకోజబ్ లేదా రిడొమిల్ మందు పిచికారి చేసుకోవాలన్నారు. పొల్లాలో నీరు ఎక్కువ చేరటం వలన, మొక్కలు భూమి నుంచి పోషకాలు తీసుకోక పోవటం వలన, ఆకులు పసుపు రంగుకి మారి మొక్కలు చనిపోయే అవకాశం వుంది. అందుకోసం 19:19:19 – నీటికి 5 గ్రాములు ఫార్ములా – 4 లీటరు నీటికి 5 గ్రాములు చొప్పున పిచికారి చేయాలన్నారు. ఈ విదంగా వర్షంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకురాలు అరుణ స్వరూప, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కైకలూరు నియోజకవర్గంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో

## పర్యటించిన మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్





కైకలూరు – పల్నాటిసాక్షి ప్రతినిధి ఈ రోజు సోమవారం జిల్లా ఇంచార్జ్ మంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలోని మండవల్లి మండలం మణుగులూరు గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావిత వల్ల కొల్లేరు లోని పెద్దడ్లగాడి వంతెనను పరిశీలించి, అక్కడ ప్రజలకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావస కేంద్రాలకి తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు జిల్లా యంత్రాంగాన్ని పోలీసు అధికారిని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారితో పాటు శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు గారు ఆంధ్ర ప్రదేశ్ వడ్డీ కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి గారు జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,కొల్లేరు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ రిలీఫ్ సెంటర్‌ను సందర్శించిన కనిగిరి

## మున్సిపాలిటీ చైర్మన్



కనిగిరి పల్నాటి సాక్షి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో తుఫాన్ బాధితుల కోసం కనిగిరి పి ఎం శ్రీ జెడ్ పి పి బాలికల ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన రిలీఫ్ సెంటర్‌ను మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మంగళవారం సందర్శించారు.రిలీఫ్ సెంటర్‌లో తుఫాన్ బాధితులకు అందిస్తున్న ఆహారం, తాగునీరు, వైద్యసేవలు, మరియు నివాస సదుపాయాలను ఆయన పరిశీలించారు. బాధితులను పరామర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు.చైర్మన్ మాట్లాడుతూ కనిగిరి శాసన సభ్యులు ఉగ్ర నరసింహ రెడ్డి, అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమన్వయంతో తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ అన్ని విభాగాలు పనిచేస్తున్నాయని అన్నారు.ప్రతి బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు చేపట్టాం అని తెలిపారు.సహాయక చర్యల్లో పాల్గొని సేవలను అందిస్తున్న వారిని ఆయన అభినందించారు.అనంతరం పునరావాస కేంద్రంలో ఉన్నవారికి భోజనం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. కృష్ణ మోహన్ రెడ్డి,గుడ్ హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పునరావస కేంద్రానికి స్థానిక లోతట్టు ప్రాంత ప్రజలు తరలింపు



బాపట్ల పల్నాటి సాక్షి (అక్టోబర్ – 28) బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్డిఓ గ్లోరియా నేతృత్వంలో బాపట్ల తాసిల్దార్ సలీమా ఆధ్వర్యంలో బాపట్ల మండలం కొండుబొట్లపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావస కేంద్రానికి నాగరాజు కాలవ గట్టున ఉన్న ప్రజలను అలాగే పూరిపాకలలో నివసిస్తున్న ప్రజలను మరియు ప్రమాదకరంగా ఉన్న ఇళ్లను గుర్తించి కొండుబొట్లపాలెం సెక్రెటరీ ఝాన్సీ లక్ష్మి ఈ ప్రాంత ప్రజలను పునరావస్తు కేంద్రానికి తరలించడం జరిగింది. పునరావాస కేంద్రంలో నివసిస్తున్న పిల్లలు, పెద్దలు, గర్భిణీ స్త్రీలను, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా చూసుకుంటూ వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు.

## కాల్వలు తవ్వి వర్షపు నీటిని బయటకు పంపిస్తున్న ఎంపీపీ మోపిదేవి హరినాద్ బాబు.




రేపల్లె, పల్నాటి సాక్షి (అక్టోబర్ 28): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నిజాంపట్నం గ్రామంలో రహదారులు, డొంకలు, నీట మునిగాయి. ఈ ప్రభావం వల్ల ప్రజల రాకపోకలకి ఇబ్బందికరంగా మారడంతో మంగళవారం ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు వర్షం, గాలులు వీస్తున్నప్పటికీ లెక్కచేయకుండా గ్రామంలో పర్యటించి ఎక్కడెక్కడ వర్షపు నీరు అధికంగా ఉన్నాయో పరిశీలించారు. ఈ మేరకు ఆయన నిజాంపట్నం ఎస్టి కాలనీలోని నిలిచిన వర్షపు నీటిని పరిశీలించి ఏకలవ్య విగ్రహం వద్ద నుండి రహదారి ప్రక్కనే కాలువలు తవ్వి నీటిని బయటకు పంపి ఏర్పాటు చేస్తున్నారు. మరియు తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందువల్ల ప్రజలు ఎవరు బయటకు రావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఉపసర్పంచ్ మోపిదేవి మార్కండేయులు, ఎంపీటీసీ, నాజర్ ఖాన్, పంచాయతీ నెంబర్లు అక్క రాజు, పార్క్ మేస్త్రి, భాషా, శ్రీను, తదితరులు ఉన్నారు.

## దారి దోపిడీ దొంగలను పట్టించిన చెప్పులు
## చాకచక్యంగా కేసును చేదించిన ఎస్సై పవన్ కుమార్







గోకవరం /పల్నాటి సాక్షి దారిదోపిడీ కేసులో నిందితులు నేరస్తలంలో వదిలేసిన చెప్పులు ఆధారంగా ముద్దాలను గుర్తించడం జరిగిందని గోకవరం ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. గోకవరం గ్రామం లోని సుమారు 100 సిసి టీవీ ఫుటేజ్ లలో తనిఖీ నిర్వహించగా చివరగా గోకవరం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న వైన్ షాపు వద్ద నిందితుడి అవే చెప్పులు వేసుకుని వెళ్లిరావడం వలన నిందితులను గుర్తించి వెంటనే అదుపులోనికి తీసుకోవడం జరిగిందని ఎస్సై పవన్ కుమార్ తెలిపారు

## సమన్వయంతో తుఫాన్ ను సమర్ధంగా ఎదుర్కొంటాం

– తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

– అండగా ఉండి ఆదుకుంటామని ప్రజలకు భరోసా



కె గంగవరం, పల్నాటి సాక్షి :- ప్రకృతి విపత్తు సమయాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని పామర్రు, కూళ్ల, సుందరపల్లి, మసకపల్లి తదితర గ్రామాల్లో తుఫాను ప్రభావిత ప్రాంతాలు, పునరావాస శిబిరాలను మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం పరిశీలించారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, స్వచ్ఛ భారత్ డైరెక్టర్ సలాది రమేష్, గంగవరం మండల టిడిపి అధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ, రామచంద్రపురం పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, మరివాడ సూరిబాబు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ పురావాస శిబిరంలో ఉన్న బాధితులతో మాట్లాడి అక్కడ అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తుఫాన్ సహాయక చర్యలను స్వయంగా పరిశీలించారు. ఈ రాత్రికి వాయుగుండం తీరం దాటే అవకాశం ఉన్నందున అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని అక్కడ ఉన్న అధికారులను ఆదేశించారు. ముందస్తు రక్షణ చర్యలుగా తుపాను ముప్పు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని ప్రజలకు ధైర్యం చెప్పారు. అధికారులు సమన్వయంతో పని చేసి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ పునరావాస కేంద్రంలో వైద్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా వృద్ధులకు, పిల్లలకు, గర్భిణీ స్త్రీల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రొట్టెలు, దుప్పట్లు, బిస్కెట్లు పంపిణీ :- తుఫాను పునరావాస శిబిరాల్లో ఉన్న బాధితులకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం సమకూర్చిన దుప్పట్లు,రొట్టెలు, బిస్కెట్ ప్యాకెట్లు, తినుబండారాలు పంపిణీ చేశారు. సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా ఈ వస్తువులు పంపిణీ చేసినట్లు సత్యం తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ పాలు పంచుకుంటుందన్నారు. ఈ వస్తువుల కిట్టు ను మంత్రి సుభాష్, పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తుఫాన్ ను సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికారులు, కూటమి నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ముందస్తు చర్యలుగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన అనగాని శివప్రసాద్.





రేపల్లె, పల్నాటి సాక్షి,( అక్టోబర్28) తుఫాను నేపథ్యంలో రేపల్లె పట్టణంలోని పునరావాస కేంద్రాలను అనగాని శివప్రసాద్, రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పునరావాస కేంద్రాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై చర్యలపై సౌకర్యాలపై అధికారులకు సూచనలు చేశారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి, తుఫాను ప్రభావం తగ్గించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు పొలాల వాస కేంద్రాలలో ఉన్నటువంటి ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సౌకర్యాలు కల్పన చేయాలని సూచించారు. రేపల్లె పట్టణంలో ఏర్పాటు చేసిన ఏడు పునరావాస కేంద్రాలను, అదేవిధంగా మండల పరిధిలోని గ్రామాలలో ఏర్పాటుచేసిన కేంద్రాలను కూడా ఆయన పరిశీలించారు. అక్కడ పరిస్థితులను సమీక్షించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి రామలక్ష్మి, ఎమ్మార్వో శ్రీనివాసరావు , మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అధైర్య పడవద్దు, భరోసా కల్పిస్తూ అండగా ఉంటాం అంటున్న బాపట్ల ఎమ్మెల్యే



కర్లపాలెం పల్నాటి సాక్షి ప్రతినిధి అక్టోబర్ 28 కర్లపాలెం మండలం తుమ్మల పల్లి గ్రామం లో మొంథా తుఫాన్ నేపథ్యంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించి, అక్కడ ప్రజలతో మాట్లాడుతున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మరియు కూటమి నేతలు.. ఈ సందర్భంగా ఆయన అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడుతూ ఎవరు అధైర్యపడవద్దు అని, ప్రభుత్వం అండగా ఉంటుందని, సంబంధిత అధికారులకు పునరావాస కేంద్రంలోని ప్రజలకు భోజనం, వైద్యం విషయంలో జాగ్రత్తలు పాటిస్తూ కల్పించాలని,ప్రజలకు అందుబాటులోనే ఉండాలని, తుఫాను తీవ్రతను దృష్టిలో ఉంచుకొని లోతట్టు ప్రాంతంలోని ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

## మొంతా తుఫాన్ పట్ల రైతులు ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండండి.
## జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ గవిని దుర్గాప్రసాద్ పిలుపు.



గోకవరం/పల్నాటి సాక్షి ప్రతినిధి. మొంతా తుఫాన్ తీరం దాటుతున్న సందర్భంగా రైతులు ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సలహాలు సూచనలు తీసుకోవాలని జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనసేన నాయకుడు గవిని దుర్గాప్రసాద్ నియోజవర్గ ప్రజలను కోరారు. ఈసందర్భంగా జనసేన నాయకులు జగ్గంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గవిని దుర్గాప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రైతులంతా అప్రమత్తంగా ఉండాలని అదే విధంగా ప్రజలు కూడా సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని చెట్లు,పాడైపోయిన ఇళ్ళలోనూహౌఉండకుండా సురక్షిత ప్రాంతాలలో ఉండాలని ఆయన తెలిపారు. నియోజవర్గంలో ఎవరు గ్రామాల్లో వారు అధికారులు సుచనలు మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని గవిని దుర్గ ప్రసాద్ కోరారు. అదేవిధంగా ఎక్కడైనా ఏదైనా కాలువ, చెరువు, చెట్లు, బిల్డింగులుహౌ అనుమానస్పదంగా ఉంటే తక్షణం అధికారులకు సమాచారం అందించాలని ఆయన అన్నారు. తుఫాను వల్ల. ఏ గ్రామంలోనైనా ఎవరికైనా ఇబ్బంది కలిగితే జనసేన పార్టీ తరఫునుంచి జనసేన నాయకులను జన సైనికులను సంప్రదిస్తే తప్పనిసరిగా జనసేన పార్టీ తరఫున బాధితులకు అండగా ఉంటామని మార్కెట్ కమిటీ డైరెక్టర్ గవిని దుర్గాప్రసాద్ తెలిపారు. కావున జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న ప్రజలు రైతన్నలు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి అధికారులు సూచనలు సలహాలు పాటించవలసిందిగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గవిని దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్టుగా మారిన కరెంటు ట్రాన్స్ఫార్మర్ స్తంభం
## – మూడు సంవత్సరాలుగా పట్టించుకోని విద్యుత్ అధికారులులి



కాకినాడ జిల్లా / గండేపల్లి అక్టోబర్ 28:పల్నాటి సాక్షి ప్రతినిధి గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామంలో ఊరికి దగ్గరగా ఒక కరెంటు ట్రాన్స్ఫార్మర్ స్తంభం పచ్చని చెట్టుగా మారింది. స్థానిక ప్రజలు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఈ స్తంభానికి పచ్చని తుప్పలు పాదులు పట్టి కరెంటు స్తంభం నుంచి ఎప్పుడూ నిప్పు రవ్వలు రాలుతూ భయాందోళనలు కలిగిస్తుందని ఎవరైనా పిల్లలు గాని వెళ్లి చెట్టు అని పట్టుకుంటే కరెంటు షాక్ కొట్టే పరిస్థితి ఉందని ముఖ్యంగా ముంతా తుఫాను నేపథ్యంలో స్తంభం అంత విద్యుత్ సరఫరా అవుతుందని వెంటనే ఎలక్ట్రికల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏలేరు దిగువ ప్రాంతాల్లో అప్రమత్తత అవసరం.... – జ్యోతుల నవీన్

– ఇర్రిపాకలో ఏటిగట్టుకు పటిష్ఠ చర్యలు





కాకినాడ జిల్లా / జగ్గంపేట అక్టోబర్ 28: పల్నాటి సాక్షి ప్రతినిధి ఏలేరు జలాశయానికి ఇన్ ఫ్లో పెరిగే అవకాశం ఉందని, కావున దిగువ ప్రాంతాల్లో అధికారులంతా అప్రమత్తంగాజగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆదేశించారు. మంగళవారం ఇరిగేషన్, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లతోజగ్గంపేట మండలం ఇర్రిపాక లోని ఏలేరు ఏటిగట్లను ప్రతిష్ట పరిచే చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి ఎక్కువ మొత్తంలో నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నుంచి అధిక శాతం నీరు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలేరు, సుద్దవాగు ప్రభావిత మండలాల్లో తాహశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు.కిర్లంపూడిమండలంలోని విఆర్ఒలు హెడ్ క్వార్టర్‌లోఉండి ఎటువంటి సంఘటన జరిగిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎక్కడా ఏ చిన్న ఇబ్బంది జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించాలన్నారు. అవసరమైన చోట రిలీఫ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నవీన్ ఆదేశించారు. బలహీనంగా ఉన్న గట్లను ముందే గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంతాల పరిధిలో గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, పిల్లలను ముందుగానే ఆసుపత్రులకు తరలించడం తోపాటు ముంపు గ్రామాల ప్రజలను రిలీఫ్ కేంద్రాలకు తరలించాలని ఆయన ఆదేశించారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను నవీన్ ఆదేశించారు.ప్రమాద స్థాయిలో ఏలేరు నీటిమట్టంఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఏలేరు రిజర్వాయర్‌కు వరద నీరు చేరడంతో నీటి మట్టం ప్రమాద స్థాయికి చేరుకుంది. అని ఏలేరు పరివాహ ప్రాంతాలని అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్, ఎస్సై రఘునాథరావు, భూ పాలపట్నం ప్రసాద్, జ్యోతుల సత్యమూర్తి, వీఆర్వో, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తొండంగి మండలంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన – ఎంపీ సానా సతీష్, ఎమ్మెల్సీ రాజశేఖర్, జిల్లా టిడిపి అధ్యక్షులు నవీన్, మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ



కాకినాడ జిల్లా / అక్టోబర్ 28: పల్నాటి సాక్షి ప్రతినిధి మొంత తుఫాను కారణంగా కాకినాడ జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ నాయకత్వం అత్యవసరంగా రంగంలోకి దిగింది. కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ రాజ్యసభ సభ్యులు (ఎంపీ) సానా సతీష్ , ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ , కాకినాడ పార్లమెంట్ లో తుఫాను తీవ్రత ఎక్కువగా ఉన్నందున తొండంగి మండలంలోని తీర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. టీడీపీ బృందం మొదటగా కొన పాపపేట వద్ద సముద్ర తీర ప్రాంతాలలో అలల ఉధృతిని, ముంపుకు గురవుతున్న లోతట్టు ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించింది. అనంతరం, తుఫాను కారణంగా తరలించబడిన కుటుంబాలు తలదాచుకుంటున్న పునరావాస కేంద్రాలకు వెళ్లి, బాధితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ మాట్లాడుతూముఖ్యమంత్రి స్వయంగా తుఫాను సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. వారి ఆదేశాల మేరకే ఎంపీ సానా సతీష్,, ఎమ్మెల్సీ రాజశేఖర్ , ఎస్ వి ఎస్ ఎన్ వర్మ , ముఖ్య నాయకులతో తో కలిసి తొండంగి మండలం లో పర్యటించడం జరిగింది. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజలకు ఆహారం, మంచినీరు, వైద్య సదుపాయాలు వంటి అన్ని రకాల సౌకర్యాలు తక్కువ లేకుండా అందుతున్నాయా లేదా అని నిర్ధారించుకున్నాం. ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూడటం మా ప్రధాన లక్ష్యం పర్యటనలో భాగంగా, తుఫాను సమయంలో మత్స్యకారులు తమ బోట్లను సురక్షితంగా నిలుపుదల చేసేందుకు శాశ్వత ప్రాతిపదికన స్థలం కేటాయించాలని చేసిన విజ్ఞప్తిని టీడీపీ నేతలు సావధానంగా విన్నారు. ఈ అంశంపై ఎంపీ సానా సతీష్ స్పందిస్తూ: “మత్స్యకారుల రక్షణ, వారి జీవనోపాధి మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం. వారి డిమాండ్‌ను మేము గమనించాము. వెంటనే జ్యోతుల నవీన్ , రాజశేఖర్ పేరబత్తుల వర్మ తో కలిసి ప్రభుత్వానికి నివేదిక అందజేసి, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటాం. తుఫాను వలన జరిగిన నష్టాన్ని అంచనా వేసి, బాధితులకు తగిన పరిహారం అందేలా కృషి చేస్తాం. ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ , మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సైతం ప్రజల పక్షాన నిలబడిన టీడీపీ, అధికారంలోకి వచ్చాక కూడా అదే నిబద్ధతతో పనిచేస్తుందని, ఏ కష్టం వచ్చినా ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, భూపాలపట్నం ప్రసాద్, అనుకుల శ్రీకాంత్, తూము కుమార్, యనమల రాజేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# తుఫాన్ కారణంగా ప్రజలు సాయంత్రం 6 గంటలు తరువాత ఇండ్ల నుండి బయటకు రాకుండా సురక్షిత ప్రాంతాలలోనే ఉండాలి

– ఆర్ డి ఓ అఖిల



రామచంద్రపురం , పల్నాటి సాక్షి :- ప్రకృతి వైపరీత్యములు మొంథా తుఫాను -2025, రామచంద్రపురం డివిజన్ లో భారీ వర్షములు/తుఫాను కారణంగా జిల్లా కలెక్టరు, కోనసీమ జిల్లా, అమలాపురం వారి ఆదేశముల ప్రకారం మంగళవారం రాత్రి అమలాపురం పరిసర ప్రాంతాల్లో తీరం దాటే అవకాశం కలదు. తుఫాను తీరం దాటే సమయంలో గంటకు సుమారు 80 నుండి 100 కీలోమీటర్ల వేగంతో వర్షం తో కూడిన ఈదుర గాలులు వీచే అవకాశం కలదు. కావున ప్రజలు 6.00 గం ల తరువాత ఇండ్ల నుండి బయటకు రాకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండవల్సిందిగా తెలియపరచడమైనది. తుఫాను నేపథ్యంలో సాయంత్రం 6.00 నుండి ఉదయం 6.00 గం. ల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున ప్రజలు ఇండ్లలో కొవ్వొత్తులు , ఇతర ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేసుకొనవలెను. రామచంద్రపురం డివిజన్ పరిధిలోని అన్నీ మండలమలలో 142 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడమైనది. ఈ సమయం లో శిధిలావస్థలో ఉన్న గృహములలో గాని, తాటాకు ఇళ్ళలో గాని లేదా సురక్షితం కానీ ప్రదేశములలో నివసించువారు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి/ పంచాయితీ సెక్రటరీ లను సంప్రదించి సదరు పునరావాస కేంద్రములను వినియోగించుకొనవలసినదిగా తెలియజేయడమైనది. తుఫాను సంబంధిత సహాయ సమాచారం నిమిత్తం 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయడమైనది. రామచంద్రపురం రెవెన్యూ డివిజినల్ కార్యాలయము నందు కంట్రోల్ రూమ్ ఫోను నెంబరు (08857%-245166).

# తుఫాన్ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి – మునిసిపల్ కమిషనర్




కనిగిరి పల్నాటి సాక్షి కనిగిరి: మొంథా తుఫాన్ దృష్ట్యా పట్టణ ప్రజలు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని మునిసిపల్ కమిషనర్ శ్రీ పి.కృష్ణ మోహన్ రెడ్డి సూచించారు. మంగళవారం తుఫాన్ తీరం దాటే అవకాశం ఉన్నందున, రాత్రి వేళల్లో ఎవ్వరూ బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాత్రి సమయంలో అత్యవసర పరిస్థితుల కోసం చార్జింగ్ లైట్లు, కొవ్వొత్తులు ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, మీటర్లు, విద్యుత్ బోర్డు ప్రాంతాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. పట్టణంలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన పక్షంలో వెంటనే స్పందించేందుకు మునిసిపల్ మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేశామని, ప్రజలు మునిసిపల్ కాల్ సెంటర్ లేదా హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని తెలిపారు ( 9700727807/ 7893114370). మునిసిపల్ కార్యాలయం మరియు సచివాలయ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలివెళ్లవచ్చని కమిషనర్ తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యం కోసం పురపాలక సంస్థ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. మునిసిపల్ హెల్ప్ డెస్క్, కాల్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కమిషనర్ పిలుపునిచ్చారు.

## ప్రజల భద్రత కోసం తుఫాన్ కారణంగా భారీ వర్షాలు ప్రభావిత జిల్లాలో రహదారులపై రాష్ట్ర హైవేల్లో ప్రైవేటు మరియు వాణిజ్య వాహనాలకు ఆంక్షలు.

– ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు




ఒంగోలు అక్టోబర్ 28.పల్నాటి సాక్షి ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల మేరకు, మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాల ప్రభావం ఉండే జిల్లాల్లో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని కొన్ని అత్యవసర చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో జాతీయ రహదారులపై ప్రయాణించే భారీ వాహనాల రాకపోకలను నేటి రాత్రి 7.00 గంటల నుండి నిలిపివేయడం జరుగుతుంది. అదే విధంగా అన్ని జాతీయ రహదారులు మరియు రాష్ట్ర హైవేల్లో ప్రైవేటు మరియు వాణిజ్య వాహనాల ప్రయాణం పూర్తిగా నిషేధించబడుతుంది. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఉపయోగించుకోవాలని లేదా సురక్షిత ప్రదేశాల్లో వాహనాలను నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అత్యవసర పరిస్థితులు మినహా రోడ్లపై ప్రయాణాలు చేయకుండా సహకరించాలన్నారు. ఈ ఆంక్షలు ఎవరి వ్యక్తిగత అసౌకర్యం కోసం కాకుండా, ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతను కాపాడడమే లక్ష్యంగా అమలులోకి తెచ్చినవి. తుఫాన్ ప్రభావం తగ్గిన వెంటనే ఈ నిబంధనలు ఉపసంహరించబడతాయి. ఈ సమయంలో ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేయడమైనది. వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ సంస్థ, మరియు పోలీస్ శాఖ నుండి జారీ అయ్యే హెచ్చరికలు, సూచనలు తప్పకుండా పాటించాలని మనవి చేయడమైనది. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం కొరకు డయల్ 112కి, పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266 లేదా సంబంధిత స్థానిక పోలీసు అధికారులకు సమాచారమివ్వాలని జిల్లా ఎస్పీ కోరారు.

# బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు పటిష్ఠం చేయాలి



అమరావతి, పల్నాటిసాక్షి గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దిడుగు గ్రామ సచివాలయంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ మీటింగ్ లో గుడ్ షెఫర్డ్ సంస్థ సిబ్బంది త్రివేణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా తండు లక్ష్మణ్ మాట్లాడుతూ మానవ హక్కులే బాలల హక్కులు, అంటే పెద్దవాళ్లకు ఉండే హక్కులన్నీ బాలలకు కూడా రాజ్యాంగబద్ధంగా వర్తిస్తాయి. అలాగే బాలలకు ప్రత్యేకంగా ఐక్యరాజ్యసమితి 1989లో బాలల హక్కుల వడంబడిక ద్వారా ప్రపంచంలోనీ బాలలందరికి హక్కులందించారు. భారతదేశం కూడా వాటిని 1992లో ఆమోదించి , ఒడంబడిక మీద సంతకం చేసి, మన బాలల కు కూడా హక్కుల వర్తించేలా చేశారు. బాలల హక్కుల ఓడంబడిక ప్రకారం 18 సంవత్సరాల వయసులోపు వారందరూ బాలలే. గ్రామీణ స్థాయిలో 18 సంవత్సరాలలోపు బాలల హక్కుల కోసం బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు పనిచేయాలన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సంస్థ కోఆర్డినేటర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ పిల్లలు మన జాతి సంపద వాళ్ళని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బడి ఈడు వయసున్న పిల్లలందరూ బడిలో కొనసాగేలాగా ఈ బాలల హక్కులపరిరక్షణ కమిటీలు పనిచేయాలన్నారు .బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి వారి హక్కులని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం విమల రాణి ఆశ వర్కర్లు సంస్థ సిబ్బంది విమల సిస్టర్ స్మిత బాలల హక్కుల కమిటీ సభ్యులు పిల్లలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం బాలల హక్కుల వాల్ పోస్టర్స్ ను బాలల హక్కుల కమిటీ సభ్యులు విడుదల చేశారు.

# తుఫాన్ ప్రభావంతో భారీ వాహనాలు నిలిపివేత – సిఐ వెంకట్రావు




పల్నాటి సాక్షి పిడుగురాళ్ల : పిడుగురాళ్ళ సి ఐ వెంకట్రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ యొక్క సూచనల మేరకు మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రతరం దాల్చుతున్న తరుణంలో జాతీయ రహదారులలో ప్రయాణించే భారీ వాహనాలకు ఆంక్షలు విధించినట్లు పట్టణ సి ఐ వెంకట్రావు తెలిపారు. రాత్రి ఏడు గంటల నుండి వాహనాలను సురక్షిత ప్రదేశాలలో నిలిపి జాగ్రత్తలు వహించాలన్నారు. అత్యవసర ప్రయాణాలకే ప్రాధాన్యత ఇచ్చి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరిన సిఐ వెంకట్రావు.

Edited, Printed, Published & Owned by : NAMBURI CHINNA SAIDAIAH, VRO Colony, RAJUPALEM (P & M), SATTENAPALLI, PALANADU (Dist.), AP (State) and Printed at M/s VASANTH PRINTERS, 2-348/40, Main Road, MULAPALEM, GUNTUR- 515591, AP and Published at RAJUPALEM (P & M), SATTENAPALLI, PALANADU (Dist.) (A.P), Editor : NAMBURI CHINNA SAIDAIAH, RNI/APTEL/2023/85189, E-mail : namburi.saidarao@gmail.com, Cell: 8919255756, 9866374146